పెద్ద కథ :

# ★ గడ్డిపూవు ★

## జరిగిన కథ

శివాజీ రచయిత. అతనికి రఘుచంద్ర, అతనిభార్య రమణితో పరిచయం అవుతుంది. రమణిచలాకీతనం, కలుపుగోలుతనం శివాజీని ఆకర్షిస్తాయి. కాని రమణి శీలంమంచిది కాదని శివాజీ మిత్రుడు నారాయణన్ చెప్తాడు. దానికి దాఖలా కనపడుతుంది. ఇది చాలదన్నట్లు ఒకరోజు రమణి శివాజీగదికివచ్చి అతనిపుస్తకంలో నేర్పుగా ప్రేమలేఖపెట్టి పోతుంది.

---

క్రింద అయ్యర్‌చేస్తున్న హడావిడికి కళ్లుతెరిచేను. ఎంతసేపు నిద్రపోయేనో. గడియారం రెండుగంటలు చూపెడుతున్నది. బద్ధకంగా వుంది. పొద్దున్న విషయం తిరిగి నన్ను పలకరించింది. నీరసంగా నిట్టూర్చేను. .... రఘుచంద్రని చూడా లనిపించింది. డ్రెస్ చేసుకొని క్రిందకి దిగేను.

గదిలోనికి ప్రవేశించిన నన్ను ఆశ్చర్యంగా చూసేడు రఘుచంద్ర. పీక్కుపోయిన కండ్లు పాలిపోయిన ముఖం, వర్చస్సుపోయిన శరీరం.... ఎన్నో నెలలు వారిగా మంచంపట్టిన రోగిలా వున్నాడు. ఆశ్చర్యపోయేను.

"రా శివాజీ. అలా కూర్చో" అన్నాడు బలహీనంగా. ఎదురుగా సోఫాలో కూర్చున్నాను

"రఘూ.... యిలా అయిపోయేరేం.... ఐదురోజుల్లో యింతమార్పు" అడిగా. పేలవంగా నవ్వేడు.

'జ్వరంగావుంది శివా. అంతేకారణం" నిజంగా నమ్మలేకపోయేను 'టీ'పాయ్‌మీద దొంతర్లుపెట్టిన ఎన్నో పుస్తకాలు నవ్వుతూ పలకరించేయి.

"చాలా చదువుతున్నారే" అన్నా.

"అవును శివాజీ. కాస్తా చికాకుగా వుంటే చదువుతున్నా. కానీ.... మీ కవులు తమాషా వ్యక్తులయ్యా. ఏవో లోకాల్లో విహరిస్తూ అర్థంలేని వ్రాతలు వ్రాస్తారు. నిత్యజీవితంలో జరిగేవాటికీ .... మీరు చిత్రించే సన్నివేశాలకీ పొందు వీసమెత్తయినా వుండదు. ఏం?" అన్నాడునవ్వుతూ. ఆ నవ్వులో తొంగితొంగి చూసింది ఏదో బాధ.

---

రచన:

మండా రామలింగస్వామి

---

"మీరీ రోజు క్రొత్తగా మాట్లాడుతున్నారు" అన్నా సిగరెట్ వెలిగిస్తూ. నన్ను సూటిగా చూసేడు.

"అవును శివాజీ. ఇన్నాళ్లూ యీ రచనలంటే నాకు పిచ్చి అభిమానం వుండేది. ప్రాణంతో సమానంగా ఆరాధించా. కానీ, యీనాడు ఎందుకో వాటిని చూస్తుంటే చించి పారెయ్యాలన్నంత కోపంవస్తున్నది. కారణం తెలీదు.... వెర్రి మొర్రి ఆశయాల్ని నాలో నాటి.... నన్నీ స్థితిలోనికి నెట్టింది యీ నవలలే....." అన్నాడు ఉద్రేకంలో. అతని ఉద్రేకంచూసి ఆశ్చర్యపోయేను.

"రఘుచంద్ర..... ఏదో ఉద్రేకంతో మాట్లాడుతున్నారు" అన్నా. చిలిపిగా నవ్వాడు తేరిపారచూస్తూ. నన్ను అపాయంగా తట్టేడు.

".... శివా. నీదింకా చిన్నగుండెయ్యా. కథలైతే వ్రాస్తావ్. నీముందు జరిగే విషయాల్ని అర్థంచేసుకోలేవ్. నీదింకా లేతవయస్సులే. నేనూ ఒకప్పుడు నీలా రచయితనే. ఎన్నో వూహలు నిత్యం నన్ను వేధించేవి. ఏవో లోకాల్లో తిరిగి ఏమేమో వ్రాసేవాడిని. అర్థంలేని ఆశయాల్ని సృష్టించుకొన్నాను. కానీ.... కవిసృష్టించే జీవితానికీ.... నిత్యం యీ ప్రపంచంలో మనంచూసే జీవితానికీ చాలా వ్యత్యాసం వుంది. నిజమైన ప్రపంచంలో కాలుపెట్టి బురదలో చిక్కుకున్నా. నా వూహలు తారుమారయ్యేయి ఈ ఊబినుంచి కాలు లాగేశక్తి లేదునాకు" ఆగేడు ఆదోలా నిట్టూర్చుతూ. ఆలోచిస్తూ అతనినిచూసేను. మూగగా నవ్వేడు. నా కళ్ళు అతనిలో దేనికోసమో వెతుకుతున్నాయి. నాహృదయం అతని హృదయాన్ని వోదార్చుతూ పరామర్శించింది.

"క్షమించాలి శివాజీ. పిచ్చిగా ఏదో అన్నా..... నారాయణన్ ఎప్పుడొస్తాడయ్యా." అడిగేడు. పరాకుగా అతనిని చూశాను.

"చెప్పినప్రకారం ఎల్లుండి రావాలి.... అన్నమాట ఏనాడు నిలబెట్టుకొన్నాడు నారాయణన్" అన్నా చిన్నగా నవ్వేడు రఘు..... మౌనంగా 5 నిమిషాలు గడిచిపోయేయి.

"మీరీ మధ్య ఏదో కథ వ్రాస్తున్నారని విన్నా.... నిజమా." అడిగేడాయన నిశ్వాసం వీలగొడుతూ.

"అవును"

"ఏమిటో ఆ కథ." అడిగేను. ఏమని చెప్పేది. ప్రశ్నార్థకంగా అతనిని చూశాను.

"మామూలు కథే."

"అంటే స్త్రీ గురించేనా" పెద్దగా నవ్వేడు.

"అవును"....! నన్ను విచిత్రంగా చూసేడు!

"శివాజీ! మీ కెప్పుడూ స్త్రీలే దొరుకుతారా చిత్రణకి! ఏముందయ్యా వారిలో. వివాహం కాబోయే యువకుడివిగా! శృంగారానికి మారుపేరు స్త్రీయేగా!" అన్నాడు నవ్వుతూ?

"ఇది కొత్తకథ రఘూ!" నన్ను చిలిపిగా చూసేడు!

"అంటే...."

"...ఓ స్త్రీని ఓ యువకుడు ప్రేమించేడు! పెళ్లాడేడు! ఆమె అతనిని మోసం చేసింది! 'పతిత'గా మారింది.

అక్కడితో ఆగిపోయింది నాకలం! ఎలా ముగించాలో అర్థంకావటంలేదు! దయచేసి మీకేమైనా తట్టితే చెప్పండి!" ఆశగా చూసేను. అతని నయనాలు చిన్నగా మూతలుపడ్డాయి. పెదాలు మెల్లగా వణికేయి. నన్ను దీర్ఘంగా చూసేడు!

"చెప్తాను శివాజీ! కానీ యిప్పుడుకాదు! నా ఆలోచనలు ఓ దారిలో పడలేదు! కొద్ది రోజులు ఆగాలి" నిట్టూర్చుతూ అన్నాడు!

గోడగడియారం నాలుగు కొట్టింది! నిశ్శబ్దంగా నడిచిపోయింది పెద్దముల్లు మరో 5 నిముషాలు ముందుకి

"రమణి వస్తానంది నీ దగ్గరికి! వచ్చిందా!"

"వచ్చేరు! రాఘవయింట్లో పార్టీవుందని వెళ్ళిపోయేరు" అన్నా! షాక్ తిన్నముఖం పెట్టేడాయన. నాలో దేనినో వెతుకుతున్నాడు.

"అలానా....! క్షమించవయ్యా! వంటమనిషికూడా రాలేదింకా కాఫీనీళ్ళయినా ఇవ్వలేక పోతున్నాను" తెచ్చిపెట్టుకున్న నవ్వుతో అన్నాడు. అతనిని పరిశీలనగా చూసేను! మౌనంగా లేచి నిల్చున్నాను,

"ఫర్వాలేదు రఘూజీ! మీరు విశ్రాంతి తీసుకోండి!....మరి నేవెళ్ళనా?" అన్నా! జీవంలేనట్టు నవ్వేడాయన! మూగగా బైటికి నడిచేను. నాప్రాణం వుస్సురంది. ఏదోలా బాధపడింది నాహృదయం. రఘూని ఎలా అర్థంచేసుకోవాలో బోధపడటంలేదు! ఏదో బాధమనస్సుని దోచుతున్నా తొణకనినిండు కుండలా వుంటాడు. సువిశాలమైన అతని హృదయం తన ఆశయాలకి జరుగుతున్న అన్యాయాన్ని చూసి బాధపడుతున్నదా? తీయగా చక్కగా సౌందర్యంతో తొణికిసలాడే అతని చిరునవ్వులో ఆ విచార ఛాయలకి అర్థం? నాలో భావాల్ని గుచ్చి గుచ్చి చూస్తున్న అతని కనుపాపల సందేశం ఏమిటి!....మెదడంతా ఆలోచనల్తో నిండిపోయింది! చెమటలుపట్టిన శరీరం చల్లగాలికి పులకితలూగింది. పబ్లిక్ గార్డెన్స్ పచ్చగా నవ్వుతూ ఆహ్వానించింది!

ప్రశాంతంగావున్న ఓ ప్రాంతంలో కూర్చున్నాను, రకరకాల పూలచెట్లు చిరుగాలులతో సువాసనల్ని జతచేస్తూ ఆతిధ్యం యిచ్చేయి, తెల్లటి, ఎఱ్ఱటి, గులాబీలు చిరునవ్వులు చిందించేయి. గులాబీఛాయలో మెరిసిపోయే రమణి నా కనుపాపలో ప్రతిఫలించింది! అంత అందమయిన పూవుని అజాగ్రత్తగా త్రుంచేమో, గులాబీముల్లు చేతిని రక్కుకొని రక్తాన్ని త్రాగుతాయి. అంతటి వర్చస్సుతో మెరిసిపోయేరమణి అరకాచిన పాలలో చిన్న మజ్జిగబొట్టువేసి విరిచి పాడుచేస్తున్నది ఎందుకో?....రఘుచంద్ర ఆశయాల్ని అభిరుచుల్ని విషలిప్తం చేస్తున్నది ఎందుకో?

"ఇక్కడ....యీమూల కూర్చున్నారా! వెదుక్కోవాలనా" సన్నటిస్వరం పరాకుగా వున్న నన్ను ప్రశ్నించింది! మౌనంగా తలెత్తి చూశాను! నవ్వుతూ నిల్చుంది రమణి! నాలో రక్తస్పందనం ఆగినట్టయింది, ఆమెని అదోలా చూసేను?

"ఈమూల కూర్చుంటే తప్పించుకోగలననుకున్నారా!... నా కళ్ళని మోసం చెయ్యలేరు" అంటూ నా పక్కగా కూర్చుంది!

"....మీరంటున్నదేమిటో నాకు అర్థం కావడంలేదు రమణిగారూ" అన్నా, నన్ను ఆశ్చర్యంగాచూసి చిలిపిగా నవ్వింది.

"అర్థంకావటం లేదేం అబ్బాయికి! నన్ను కలుసుకోవాలని వచ్చినవారు యిలా యీమూల కూర్చోవాలా! మీరు వస్తారన్న సంగతి నాకు తెలియదనా? నామీద నాకు ఆమాత్రం విశ్వాసం వుందిలెండి!" పెద్దగా నవ్వుతూ అంది, నా హృదయం బెదిరిపోయింది ఆ మాటలువిని, ఆమెని తీక్షణంగా చూసేను. పెదాల్ని తమాషాగా కొరుకుతూ, మత్తుగా నన్ను చూసింది! విలాసంగా రెండు జడల్ని సర్దుకొంది.

"సోదరీ!" అన్నా సాఫీగా. తెల్లబోయింది! నన్ను బెరుకుగా చూసింది?

"సోదరీ! ఎందుకు నన్నిలాపరీక్షిస్తావ్, అంతటి ఉన్నతస్వభావుడే రఘుచంద్ర, అతనిభార్యగా మీరు యిలాంటి కోరికల్ని కోరటం ఎంత అన్యాయమో ఆలోచించండి, మిమ్మల్ని మనసారా ఆరాధించుతున్నాడే, మీరూపాన్ని పూవులతో పూజిస్తున్నాడే, మీ సుఖానికి సర్వం త్యాగం చేస్తున్నాడే. మీ ఆనందంలో పాలుపంచుకొని భాగస్వామిగా చేసుకున్నాడే. ఆ యువకుడి హృదయాన్ని యెలా చీల్చి చెండాడుతున్నావో ఆలోచించు రమణీ! ఎఱ్ఱగా అరకాలిన మట్టి కడవని చేతులారా జారవిడిచి ముక్కలుముక్కలుగా చేయగలవు! కానీ. ఆ ముక్కల్ని తిరిగి పేర్చి కడవ రూపం తేగలవా! ఆలోచించు" అన్నా మెల్లగా. బిక్కచచ్చిపోయిందామె! నన్ను బిక్కబిక్కమంటూచూసింది! ఆమెముఖం ఎఱ్ఱగా కుంకుమవర్ణం దాల్చింది!

"మీరేమంటున్నారు" హీనస్వరంతో ప్రశ్నించిది!

"....మీరు వ్రాసిన జాబుకి జవాబు చెప్తున్నాను! నాలో యింకా జీవం నిలిచి వుంది! నాలో జ్ఞానం యింకా నశించిపోలేదు. అవివేకమైన పనులకి నా ఆత్మ అంగీకరించదు. వివేకం లోపించి కంటికి పొరలు కప్పి అంధకారంలో సంచరించే జీవుల్ని చూసి నా ఆత్మ జాలి పడుతుంది? వారి అవివేకానికి సిగ్గుపడుతుంది. వారిని ఆ చీకటినుండి వెలుగులోనికి చేర్చడానికి

(తరువాయి 24వ పేజీలో)

## గడ్డిపూవు

(22 వ పేజీ తరువాయి)

ప్రయత్నిస్తుంది!.... నా మాట వినండి! అటువంటి వుత్తముడికి అన్యాయం చేయకండి. ఈ విషయం తెలిస్తే రఘు యెంత బాధపడతాడు! అతని బాధ ఎటువంటి అక్రమాలకి దారి తీస్తుందో ఆలోచించండి" ఆగేను. ఆమె కళ్లు నెత్తుర్ని వర్షించేయి. కోపంతో ఆమె శరీరం వణికింది. నన్ను విసురుగా చూసింది.

"మీ ఉపదేశాలకి థాంక్స్! ఒకరికోసం నా సుఖాన్ని నేను కాదనుకోను!....ఇంకొకరు యిలా చెప్పివుంటే ఏం చేసేదాన్నో! పెద్ద జ్ఞానిలా మాట్లాడేవు నువ్వు మూర్ఖుడివి." అంటూ లేచి నిల్చుంది! విసురుగా నడిచివెళ్ళి పోయింది! నిశ్చేష్టుడనయ్యేను! ఆమె వెళ్తున్న వేపు నిర్లిప్తుడనై చూసేను! చిన్న చిరునవ్వు నా పెదాలమీద నాట్యం చేసింది. నా గుండె రిలీఫ్‌గా గాలిని పీల్చింది. ఎఱ్ఱ గులాబీలు సిగ్గుగా తలలు వాల్చుకొన్నాయి...."....!!!

* * *

'కాలెండర్'లో పదిరోజులు ముందుకి నడిచేయి! ఈ పదిరోజులూ ఎలాగడిచేయో నాకేతెలీదు! ఆరోజు ఆ సంఘటన జరిగేక రఘువంద్రని చూడటానికి నా మనస్సు వెనుకాడింది! ఆ యింటిలో అడుగు పెట్టటానికి సిగ్గుపడ్డాను....అతని ఆరోగ్యం యెలావుందో అన్నశంక పీడిస్తున్నా అణుచుకొన్నాను!

రెండ్రోజుల్లో వస్తానన్న నారాయణన్ పదిరోజులైనా అయిపులేడు!

వ్రాస్తున్నకథని పూర్తిచేద్దామనుకున్నా కలం సాగటంలేదు! ఆలోచనలు విరివిగా దాడిచేస్తున్నాయి! ముగింపు యెలా వుంటుందో?

టైంపీస్ పదిగంటల్ని చూపుతున్నది! ఏష్‌ట్రే సిగరెట్ పీకలతో నిండిపోయింది. విసుగ్గా 'పెన్'ని "టీపాయ్‌మీద పడేసాను!...." తలుపుతెరిచిన శబ్దంఅయింది!

"అయ్యా! మీకోసం ఎవరో అమ్మాయి క్రింద వెయిట్ చేస్తున్నారుసార్" అన్నాడు ప్రవేశించిన బోయ్!

కనుబొమల్ని ముడిచి అతన్నిచూసేను! ఎవరుచెప్మా?

"పేరు కనుక్కున్నావా" అడిగా! నవ్వేడువాడు!

"ఆమె చెప్పనన్నారు సార్" అంటూ వెళ్ళిపోయేడు! 'హేంగర్'నున్న షర్ట్‌ని వేసుకొని క్రిందకి వెళ్ళేను! విజిటర్స్ రూంవేపు దారితీశాను! 'కిర్రు'మంటూ తలుపులు తెరుచుకొన్నాయి! .... వొక్కసారిగా ఆశ్చర్యపోయేను!

"మీరా!" అన్నమాటలు నా నోటినుండి అనుకోకుండా వెలువడ్డాయి! బరువుగా కళ్లెత్తి నన్నుచూసింది రమణి! వాడిపోయినముఖం .... చిందర వందరగా చెదిరిన 'తల'....! మాసిపోయిన చీర.... ఉబ్బెత్తుగావున్న కళ్లు శోకదేవతలా వుందామె! నిశ్చేష్టుడనయ్యేను ఆమెని ఆ రూపంలో చూసి!

నన్నుచూసి ఆపుకోలేని దుఃఖాన్ని బైటికి వెదజల్లిందామె! ఎందుకో? అర్థంకాలేదు! ఏదో బాధతో సతమత మయ్యేను!

"రమణీ....! ఏంజరిగింది"....ఎందుకీ విచారం" ప్రశ్నించేను! వెక్కి వెక్కి ఏడుస్తూ, నీళ్లుకారుతున్న కళ్ళతోనన్ను చూసిందామె! ఏదో చెప్పబోయింది! గొంతుక పలకలేదు!

"రమణీ ....! ఎందుకీ దుఃఖం.... చెప్పండి....ప్లీజ్!"

"ఏమని చెప్పాలి శివాజీ! వారు పదిరోజులై కనిపించడంలేదు! ఏమయ్యేరో.... ఎక్కడున్నారో" అంది బోరుమంటూ!.... నా మీద పిడుగు పడ్డట్టయింది!.... రఘుచంద్ర ఏమయ్యేడో!

"అంటే ఎక్కడికి వెళ్ళేరో మీకు తెలీదా"- నన్ను బరువుగా చూసింది!

"తెలీదు శివాజీ! నన్ను అన్యాయంచేసి ఆయన వెళ్ళిపోయేరు! రెండు రోజులా ఎక్కడికో వెళ్ళేరని వూరుకొన్నాను! యిప్పటిదాకా రాలేదు....! ఆఫీస్‌లో రిజైన్ చేసేసేరు! నన్ను విడిచి ఎక్కడికో కనపడని ప్రాంతానికి వెళ్ళిపోయేరాయన"

"నిజం....! నేను నమ్మలేకుండా వున్నాను."

"నేనూ నమ్మడంలేదు శివాజీ! అంత దయార్ద్ర హృదయుడికి, నన్నొంటరిని చేసి యిలా వదలిపోవటానికి యెలా మనస్సు వొప్పింది! అది నా తప్పే శివాజీ! నేను నీచురాలిననే తెలిసే పెళ్ళాడా రాయన! నా అందం అతనిని ఆకర్షించిందనుకొన్నా! అతని మంచి తనాన్ని అనువు చేసుకొని విచ్చల విడిగా తిరిగేను! అతని హృదయం విరిగింది!.... నన్ను విడిచి వెళ్ళిపోయేడాయన!.... శివాజీ...! నీతోబుట్టుగా ప్రార్థిస్తున్నాను! నీకు తెలిస్తే చెప్పవా! అతని కాళ్ళమీదపడి ప్రార్థిస్తాను! వేడుకొంటాను! నన్ను క్షమించమంటాను! అప్పటికి కానీ నాయీ నీచ బ్రతుకుకి విముక్తి లేదు, చెప్పవా" అంటూ నా చేతిని పట్టుకొంది! ఆమె వేడి వేడి కన్నీటిబొట్లు నా చేతిపై పడి క్రిందకి జారిపోయేయి! ఆమెని జాలిగా చూసేను!

"రమణీ! నీ జీవితాన్ని నీ చేతుల్తో నీవే నాశనం చేసుకొన్నావు! అమాయకుడైన అతనితో చెలగాటం ఆడేవు! విసుగెత్తి వెళ్ళిపోయేడాయన! ఎక్కడికి వెళ్ళేడో.... ఏం చేస్తున్నాడో! నాతో మాత్రం చెప్పేడా! ఆత్మాభిమానం వున్న జీవి అతను! అతని కోపం ఏ దారి తొక్కిందో మన వూహకి అందదు" అన్నా! బోరుమంది రమణి! నా కంఠం దుఃఖంతో బొంగురు పోయింది! దీనంగా నన్ను చూసింది!

"అంతేనా శివాజీ! నీకు తెలియదా! రఘూ నన్ను క్షమించడా! అతని కోపం చల్లారదా!" వణుకుతున్న స్వరంతో అడిగిందామె! ఏమని చెప్పను? చెమర్చిన కళ్ళని తుండుగుడ్డతో తుడుచుకొన్నాను!

(తరువాయి 27వ పేజీలో)

పెదన పైడమ్మ సంబరాల్లో- అమ్మవారు ఉరుకులూ పరుగులూగా ఊరేగుతూంటే,- దారి పూజగా అందరూ,- దోసపళ్లూ డబ్బులూ విసరడం కొంతయ్య చూశాడు! అదేమిటని తల్లిని,- అంటే నరయ్య భార్య చుక్కమ్మను. అడిగాడు ఆ తల్లి చలపను పేదా బిక్కీ బతికేందుకు!- అంది!- అయితే,- మిగతా రోజుల్లో,- వాళ్లు ఎలా బతుకుతారు?- అన్నాడు? నీలాటివాళ్ళు ధర్మంజేస్తే- అని ఆ తల్లి నవ్వుతూ అంది.

ఆ మాట పట్టుకున్నాడు, కొంతయ్య, రోజూ తండ్రిని వేధించేవాడు! నాన్నా! నాకు డబ్బులియ్ ధర్మం జేస్తానని!

చివరకోనాడు నరయ్య,- యిచ్చేది,- నేను కాదు నాన్నా,- మన యింట్లో ఉన్న లక్ష్మీదేవి! అని చెప్పి,- చందనం ముద్దలో,- గోప్యంగా ఉంచి కొలుచుకుంటూన్న ఆ దేవీ మూర్తిని, పిల్లవాడికి,- చూపించి,- మొక్కించి,- యిక వాడు స్వతంత్రంగా వ్యవహరించేందుకు వలసిన పటువంటి చేవ మెలకువ నేర్పడంతో,- ఆ కొంతయ్యకు, అది మొదలు,- అదే వృత్తి,- అదే రక్తి.

కొంతయ్య భూమ్మీద ఉన్నంతకాలమూ బీద సాదకు,- పొట్ట చేతపట్టుకోవలసిన అగత్యం లేకపోయింది! అంతే రూకలు విరజిమ్మే వాడన్నా,- కాదు! యింటికి వచ్చి చేజాచిన వాడి కల్లా,- దిన వెచ్చమిచ్చి, పై ఖర్చుకో చిప్పు బేడ యిచ్చేవాడు!

అంతేనా,- అంతకు మించి ఘరానాగా ధర్మం చేయలేదా,- అంటే- చేసి ఉండవచ్చునేమో కాని, రెండో కంటికి తెలియలేదు.

సాతాని మన్నారుస్వామి,- తుమ్మూరి బాపన్న చెరువు గట్టున రామమందిరం కట్టిస్తానని యింటికో పిడికెడు బియ్యం పోగు చేసేవాడు! అది ఆతగాడి జన్మ తపన! అలా పదేళ్ళు పోగుచేసినా, పునాదులకు పైన మరో మూరెడు పైకి లేవలేదు! ఆ రోజు కారోజు పైనబడ్డ కొద్దీ మనిషి మునపటిలాగా,- తిరగలేకపోతున్నాడు! ఒకనాడు,- కొంతయ్య యింటి దగ్గర కాళ్లు పట్టుకుపోయి- రామా! నాకీ సుకృతం దక్కించవా తండ్రీ!- అంటూ అనుకున్నాడు!

అది,- కొంతయ్య విని ఉండవచ్చునేమో మనకు తెలియదు! కాని,- మళ్ళీ శ్రీరామనవమి నాటికి మందిరం పూర్తి అయ్యి,- ఉత్సవం జరిగింది!-

ఆ తగులూ మిగులూ, కొంతయ్యే భరించాడంటారా?- గ్రామంలో ఎవరూ,- ఆమాట అననిమాట నిజమే కాని,- ఉన్నటుంది వీడికి యీ లక్ష్మీ కటాక్షం ఎలా కలిగిందా అని,- ఒకరిద్దరు పామేదాలు అనుకున్నమాట వాస్తవం.

సరేనయ్యా,- అప్పటిమాట కేమొచ్చెగాని,- యిప్పుడు ఆ గ్రామమూ,- అలాటి ధర్మాత్ములూ లేరనేగా,- నీవు అనేది! ఒప్పుకున్నామే అనుకో!-

పోనీ,- యీ ఒక్క విషయం,- తెలిస్తే- చెప్పు!- ఆ లక్ష్మీదేవి విగ్రహం ఏమైంది?

ఏమౌతుంది?- ఆ చందనపు ముద్దలోనే ఉంటుంది! మళ్ళీ కాలం కలిసొచ్చి మరో కొంతయ్యంటూ పుట్టుకొస్తే- అప్పుడు అతగాడి కంటపడుతుంది.

పోనీవయ్యా! ఆ రామమందిరమన్నా ఉందా?

మందిరం ఉంటే మట్టుకు రాముడుండద్దూ- మీ మహాపట్నంలో, మీలాటి యోధానుయోధుల మధ్య,- ఒకవేళ ఉందామన్నా,- వాడుండగలడా?-

నిజంగా, మీరు ఉండనిస్తారా?-

అలా అయితే,- సంజెదీపం వేళ, చల్లనివేళ- మీకైన యిల్లాలి లాలింపు చూపులో,- లక్ష్మీదేవి లేదా?- మీ బాలుడి చిరునవ్వే శ్రీరాముడు కాడా?-

:o:

## గడ్డిపూవు

(22 వ పేజీ తరువాయి)

"అతనిలో వోర్పు నశించింది రమణీ. పరోక్షంగా విని, ప్రత్యక్షంగా చూసి ఎన్నోసార్లు అతను నిన్ను క్షమించేడు!.... కానీ.... అతని మంచిని నువ్వు దుర్వినియోగం చేసుకున్నావు. ఫలితం అనుభవించక తప్పదు! ఏనాటికైనా అతనిని చేరుకోగలవేమో! ఆ దైవాన్ని ప్రార్థించుకో... సెలవ్" అంటూ లేచి నిల్చున్నాను! నన్ను వెఱ్ఱిగా చూసింది! మౌనంగా బురద్రించుకొని బైటపడ్డాను! ఏదో బాధ.... అప్పులు పోయినంత విచారం! దుఃఖం కంటినిండా పేరుకొంది! బోరున ఏడవాలనిపించింది! పరుగు పరుగున గదిలోనికి ప్రవేశించేను!.... నా కంటినుండి నీటి బిందువులు జల జలా రాలేయి!.... ఏమిదో యీ అనుబంధం?

"విచారించి లాభంలేదు శివా! జరగవలసింది జరిగింది! అతను యీనాటికేనా కళ్ళు తెరిచే..! మనకి దూరమయ్యేడనే అనుకోవాలేకానీ.... అతను నిజమైన సుఖాన్ని యిప్పటినుండే పొందగలడు! ఈ ఉత్తరం చదువుకో!" నారాయణ స్వరంవిని తలెత్తేను! చిరునవ్వు చిందిస్తూ ఎదురుగా నిల్చున్నాడు నారాయణ! ఆశ్చర్యంగా చూసేను! అతను అందిస్తున్న కవర్ని అందుకున్నాను!

"నువ్వెప్పుడు వచ్చేవ్ నారాయణా" అడిగా కవర్ని చింపుతూ!

"నువ్వు రమణితో మాట్లాడుతున్నప్పుడు" నవ్వుతూ అన్నాడు!

"ఆమె ఏమంటున్నది" అడిగాడు! అతనిని మూగగా చూసేను!

"జరిగిన దానికి విచారిస్తున్నది! విడిచి వెళ్ళిన రఘూని వెతికి తెమ్మంటున్నది! పాపం అమాయకురాలు!" అన్నా! పెద్దగా నవ్వేడు!

"ఆమె అమాయకురాలా! కాదు.... ఆమె అవినీతికి నిలయమై అక్రమాలతో ఆ అమాయకుడిని ఆటలాడించినరాక్షసి.... కుంటి.... స్త్రీ....!" అన్నాడు కోపంగా! అతనిని పరీక్షగా చూసి కవరులోని కాగితాన్ని బైటికి తీసేను....
"ప్రియమైన శివాజీ!

"అంతా వింతగా వుందికదూ! ఈ జీవితమే వింత కథ కదూ! ఆ కథలో ఎన్నో సంఘటనలు జరుగుతాయి! ఎన్నో పాత్రలు సజీవంగా నడుస్తాయి! కానీ.... ఆ నడకకి అర్థం వాటికి తెలీదు! ఒక మనిషికీ మరో మనిషికీవున్న అనుబంధం ఎవరికీ అర్థంకాదు! మనిషిగా పుట్టినందుకు మరో మనిషితో సంబంధం వుండాలనటం పరిపాటి...! కానీ.... ఎందుకు వుండాలన్న ప్రశ్నకి జవాబులేదు....!

నీతో పరిచయం వింతగా జరిగింది! కవిగా పరిచయం అయేవు! నీ కథలు నన్ను ఏవో లోకాల్లో తేల్చేయి! ఆఖరికి నీ కథేనా నా కళ్ళు తెరిచింది!

నీకు జ్ఞాపకం వుందా? ఓనాడు అడిగేవ్! నీవు వ్రాసిన ఓ కథకి ముగింపు చెప్పమన్నావ్! అనాడు చెప్పలేక పోయేను! కథలా చెప్పి నా కళ్ళు తెరవ బోయేవ్? నీ భావం అనాడే అర్థం అయింది!.... ఈనాడు నీ ప్రశ్నకి జవాబు చెప్తాను. వింటావా?

"రమణి" చాలా అందమయింది! ఆమె నన్ను ఆకర్షించిందని మీరందరూ అనుకొన్నారు! ఆమెని వివాహం చేసుకొంటానని చెప్పగా నారాయణ ఓ వింత మాట అన్నాడు! "గడ్డిపూలు అందంగా వుంటాయి! అలా అని వాటిని తలలో తురుముకొంటారా!" అంటూ ప్రశ్నించేడు! అనాడు నవ్వి వూరుకొన్నాను! ఆ గడ్డిపూలకి సువాసన ద్రవ్యాలు పూసి వింత శోభ సృష్టిద్దామని అనుకొన్నా....

రమణి స్వభావం మంచిదికాదన్న సంగతి నాకు తెలుసు! ఆమె శీలం చెడ్డదనీ తెలుసూ! ఎందరో ఎన్నో విధాల చెప్పేరు! కానీ ఆమెనే ఎందుకు పెళ్ళాడేను? ఆమెని ఓ దారిలో పెట్టగలనన్న విశ్వాసంతోనే అందుకు సిద్ధపడ్డాను! ఆమె పతిత! కానీ ఆమె అలా అవటానికి కారణం! ఈ సంఘం.... ఈ సంఘంలోని వ్యక్తులేకదూ! ఆమెలో వున్న చిన్న విషబీజాల్ని పెంచి పెద్దచేసి మహావృక్షంగా మార్చేరు! అందమైన ఆడది! అడ్డదార్లు పట్టిన ఆడది! నా దానిగా చేసుకొంటే ఆమె ప్రవర్తన మారి సంసార స్త్రీగా నూతనకాంతుల్ని వెదజల్లుతుందనుకొన్నా.

కానీ.... మానవ ప్రయత్నానికి దైవ ప్రతిష్ఠంభన ఎప్పుడూ వుండేదేగా!

శివా! నా విషయంలో ఆ దైవం మరీ కఠినంగా ప్రవర్తించేడయ్యా! ఆమెలో మార్పు రాకపోవటమే కాకుండా, ఆమె ప్రవర్తన భరించలేనంత బాధాకరంగా తయారయింది!

నారాయణ చెబితే వినలేదు! నిజంగా నేను మోసపోయేను! ఆమె స్వేచ్ఛా ప్రణయానికి అడ్డు నిలవలేను! ఆ బంధం నుండి విడిపోయి దూరంగా పారిపోవా లనుకున్నా! పారిపోయేను! పిరికివాడిని కదూ!

స్త్రీ హృదయాన్ని అర్థంచేసుకోవటం కష్టంకదూ! కానీ స్త్రీ జాతంతా "రమణి" వంటి వారు కాదు కదూ!!

ఒకటే విచారం! నా ఆశయాలు దెబ్బ తిన్నాయి! మనసారా ప్రేమించిన 'ఆమె' దూరం అయింది! జీవితంలో వోడి పోయేను!

కానీ.... నేను మూర్ఖుడివికాను శివా! నీ కథలలో మాదిరి ప్రాణం తీసుకోను!

దూరంగా.... మద్రాస్ రాష్ట్రంలో యీ చిన్న పల్లెలో ఓ చిన్న ఉద్యోగం కుదిరింది! నారాయణ వివరాలు చెప్తాడులే!

నన్ను క్షమించవా! హైదరాబాద్‌నుండి వచ్చేటప్పుడు నీకు తెలియజెయ్యనేనా లేదూ!.... తెలియజేస్తే నన్ను కదల నిచ్చేవాడవా! మద్రాసులో నారాయణని కలిసేను!

"ఎప్పుడైనా వీలుచూసుకొని యిక్కడికి రాగలవా? నిన్నెప్పుడూ ఆహ్వానిస్తూనే వుంటుంది నా మనస్సు

ఉండనా మరి

శెలవ్

"సి"

రఘుచంద్ర

: సమాప్తం :

—:O:—

# పసిడి హృదయాలు

(20 వ పేజీ తరువాయి)

వారంరోజులు గడచిపోయాయి. అతని తల్లి కొడుకుగురించి గోలపెట్టింది. రంగ నాధంగారింట్లోకూడా అలజడి బయలు దేరింది. రాజా పోయినదానికంటె అతని గురించి వాసు పిచ్చివాడిలా తిరగటం వాళ్ళను కలత పెట్టింది తండ్రినికూడా ఎదిరించి "ఒక అమాయకుని ప్రాణాన్ని ఉసురుపెట్టుకున్నారు- మీ కడుపు చల్లగా వుంటుందనుకోకండి మీరు పెట్టే కష్టాలు సహించలేక నేనే ఆ దొంగతన అంటకట్టా కున్నిదస్తున్నానిప్పుడు...."అన్నాడు వాసు.

బుద్ధిమంతుడు సుగుణ హృదయుడు అనుకున్న వాసు తెంపిరిలా, నిర్లక్ష్యంగా చదువు మానేసి వూరమ్మట తిరగటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది.

అంతటితో సరిపోలేదు మతిస్థిమితం లేక తిరుగుతూ ప్రమాదావశత్తు ఒక కారు క్రింద పడ్డాడు. ప్రాణాపాయం కలగక పోయినా పాడులో కొన్ని మర్చిపోగలిగిన స్థితి అతన్నావరించింది.

తనసర్వస్వాన్ని కొడుకుకోసం త్యాగం చేయటానికి సిద్ధంగావున్న రంగనాధంగారి ఆశలు అలాగే వుండిపోయాయి ఫలితం శూన్యం!....కాలచక్రం తన పనిలో నిమగ్నమైంది.

ఓనాడు వాసుపేర ఒక మనియార్డరు, ఉత్తరం రావటం అందరికి ఆశ్చర్యం కలిగించింది

ఆ ఉత్తరంలో యిలావుంది

"ప్రియ వాసూ! ఇన్ని రోజులనుంచి నేనేమై పోయానో అని కంగారు పడివుంటావు నేనిప్పుడు క్షేమంగానే వున్నాను. నన్నో వ్యక్తిగా తయారు చెయ్యాలని నీవు చేసిన ప్రయత్నాలన్నీ నాకు తెలుసు నీ మనస్సు కిష్టంలేక పోయినా నన్ను మీ యింటినుంచి పంపేయటాని కవలంబించిన పద్ధతులన్నీ నేను సహించగలిగినా మన స్నేహమేఅడ్డువచ్చింది. ఎన్నికష్టాలుపడినా నీవు నాదగ్గరుంటేచాలని తృప్తిపడేవాడిని. కాని, ఆఖరికి దొంగతనం ఆరోపించి నీవు నన్ను బయటకు పంపుతున్నప్పుడు నిజంగా నాకానందం కలిగించేది నా ఆత్మ గౌరవ మేనని తెలుసుకున్నాను.

"నాకెంతో ఆనందం కలిగింది ఒక వ్యక్తిగా ఒకచోట బ్రతక